ఉత్సాహ భరితంగా టెన్నికాయిట్ ఎంపికలు

ప్రజాశక్తి - కడప

రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల టెన్నికాయిట్ ఎంపిక కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగాయి. కడప నగరంలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో శనివారం ఎంపిక కార్యక్రమాలు ఉమ్మడి టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎసిసి కార్పొరేషన్ ఇడి డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు వ్యవహరించాలని కోరారు ఉమ్మడి కడప జిల్లా నుంచి వెళ్తున్న పురుష మహిళా జట్టు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ చూపాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలతో సమానంగా కెరీర్ పైన కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు. ఎంపికైన టీములు శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమంలో నిహార్ కంప్యూటర్స్ అధినేత ఇంతియాజ్ కబడ్డీ అసోసియేషన్ నాయకుడు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

బి.మఠం : ఆందోళనకు మేము సైతం అంటున్న చిన్నారులు

తగ్గని అంగన్'వేడి'

కళ్లకు గంతలు కట్టుకుని నల్లబ్యాడ్జీలతో నిరసన
కాంగ్రెస్, టిడిపి, ప్రజా సంఘాల సంఘీభావం

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కళ్లకు గంతలు కట్టుకుని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. కేంద్రాలకు తాళాలు పగులగొట్టించడం, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోంది. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

పులివెందుల టౌన్ : మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

చాపాడు : అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెల్పుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

పులివెందుల టౌన్ : అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పగలగొట్టడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీలు చేస్తున్న ధర్నాలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం ఈనెల 12 నుంచి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలను మూసేసి పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు జీతాలు పెంచాలన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పులివెందుల ఏరియా కార్యదర్శి గఫూర్, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **చాపాడు** :అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా కోరుతున్నా ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తోందన్నారు. **దువ్వూరు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాలుగు రోజులుగా తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేపట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా శనివారం వారు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. **ముద్దనూరు :** రాష్ట్రాన్ని పరిపాలించడంలో జగన్ ఘోర వైఫల్యం చెందారని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో శనివారం ఆయన మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులను, అంగన్వాడీలను మోసం చేశారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణారెడ్డి, సత్తార్, రాజశేఖర్ యాదవ్, నాయుడు, కర్ణ, మాబు పాల్గొన్నారు. **మైదుకూరు :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మైదుకూరు సిడిపిఒ కార్యాలయం వద్ద చేస్తున్న ధర్నా నాలుగోరోజుకు చేరింది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, కార్మికులు వేదమ్మ, లత, లక్ష్మీదేవి పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నాలుగు రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు శనివారం మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మద్దతిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఓ నియంతలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సునీల్, రాహుల్, దేవ, టిడిపి మండలశాక అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, పూజ శివయ్య, సుధాకర్, జయరామిరెడ్డి, మండల యువ నాయకులు శ్రీను పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సిపిఐ సుబ్బరాయుడు, మంజుల, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, అధ్యక్షులు రాణి, సువార్తమ్మ, నాగలక్ష్మి, గీత, రాజి, రామసుబ్బమ్మ, రాజుపాలెం సెక్టార్లో ఇందిర, లక్ష్మీదేవి, పద్మ, నిర్మల పాల్గొన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. **ఎర్రగుంట్ల :** అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరసన కార్యక్రమంలో శనివారం ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు **వేంపల్లె :** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సిఐటియు, ఎఐటియుసి నాయకులు లలిత, సావిత్రి, సరస్వతి, శైలజా తెలిపారు. శనివారం వీరి సమ్మెకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. పథకాలను కూడ రద్దు చేయడం శోచనీయమని అన్నారు. **చాపాడు :** చాపాడులో ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు శనివారం మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మద్దతు తెలిపి, తమ సంఘీభావం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామాంజనేయులు, నాయబ్, రంతుల్లా, మధు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** ఎన్నికల ముందు అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. 5వ రోజు అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం, పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, నర్సమ్మ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. **కడప :** కడప అర్బన్, గ్రామీణ ప్రాజెక్టు కార్యాలయాలు ఎదుట నిరసన తెలుపుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రితమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలతోపాటు సామాన్య జనాన్ని కూడా ముఖ్యమంత్రి మోసం చేశారని విమర్శించారు. సిబ్బందిని వేదిస్తున్నారని, అసలు విధులు పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాలకు వెళ్ళమంటున్నారని, వారికి గట్టి సమాధానం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోఫూరి శ్రీనివాసులు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, గౌరీ పాల్గొన్నారు. **బద్వేలు :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధం తక్షణమే ఆపి వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అంగన్వాడి సెంటర్లపై దాడులు చేసి తాళాలు పగలు కొట్టిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, పట్టణ నాయకులు రమణారెడ్డి, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. సమ్మెకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, కాంగ్రెస్ నగర అధ్యక్షులు విష్ణు ప్రియతమ రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. ఎన్. సుబ్బమ్మ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య మద్దతు ఇచ్చారు.

ఎర్రగుంట్ల : అంగన్వాడీల నిరసనకు సంఘీభావం తెల్పుతున్న భూపేష్‌రెడ్డి

అభ్యర్థుల వయోపరిమితిని పెంచాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టు అభ్యర్థుల వయోపరిమితిని 42 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు వరకు పెంచాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షులు సి.పి. నాగేంద్ర డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరిలో ఉద్యోగ కేలండర్‌ను ని విడుదల చేస్తానని చెప్పి దాదాపు ఐదేళ్లవుతున్నా ఇంతవరకు ఇంతవరకు నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శిం చారు. తూతూ మంత్రంగా ఇప్పుడు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే నోటిఫికేషన్ అనే విధంగా కనబడుతుందని ఆరోపించారు. వయోపరిమితితో పాటు ఉద్యోగాల సంఖ్యను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా హెచ్చరించారు కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై టాస్క్ ఫోర్స్ పరిశీలన

చింతకొమ్మదిన్నె: ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల మూల్యాంకనంలో భాగంగా శనివారం మండలం పరిధిలోని రసూల్ పల్లి గ్రామసచివాలయ గ్రామాల్లో జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణాధికారి అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి, ఎన్‌హెచ్ఎమ్ జిల్లా ప్రోగ్రాం అధికారి నారాయణ, జిల్లా డిపిహెచ్ ఎన్ఒ అరుణ కుమారి, ఎంఐఎన్ రాజశేఖర్ తో కూడిన జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరుత్పత్తి, పిల్లల ఆరోగ్యం గర్భిణులు, కౌమార బాలికల కార్యక్రమాల మూల్యాంకనాన్ని, తదుపరి రిపోర్టులను సంబంధిత రాష్ట్ర విభాగానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కలసపాడు : మండలంలోలని చెన్నారెడ్డిపల్లెలో ఆర్‌సిఎం చర్చి పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది వృద్ధులకు శనివారం పోరుమామిళ్ల ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమస్‌రెడ్డి దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకుని దుస్తులు వితరణ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి వృద్ధులకు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి : హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - కడప

కడప న్యాయవాదులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టు పోలియో జడ్జి భానుమతి అన్నారు. శనివారం ఆమె కడపకు వచ్చారు. సాయంత్రం జిల్లా కోర్టులోని కడప బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. తొలుత కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను హైకోర్టు జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. కడప బార్ అసోసియేషన్ బిల్డింగ్ పైన రూములు ఏర్పాటు చేయాలని కోరారు. 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపు ను రద్దు చేయాలని కోరారు. న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా కోర్టులో వివిధ కోర్టులకు సంబంధించి జడ్జిల కొరత ఉందని, వారిని నియమిస్తే కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేందుకు వీలుంటుందని ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. మహిళా కోర్టు, ఫోక్సో కోర్టులకు సంబంధించి జడ్జిలను నియమించడంతోపాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యం కల్పించాలని వివరించారు. అనంతరం హైకోర్టు జడ్జి భానుమతి మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను హైకోర్టు చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకువెళ్లి సానుకూలమైనంతవరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. జూనియర్ సివిల్ జడ్జిల కొరత లేకుండా చూస్తానని చెప్పారు. అనంతరం హైకోర్టు జడ్జి భానుమతిని కడప బార్ అసోసియేషన్ తరపున సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహ్మద్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి దీన బాబు, ఫస్ట్ ఏ డి ఎం నందిని, సెకండ్ ఏడిఎం భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి, జడ్జీలు, కడప బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.ఎస్. బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి వై. టి. జె. కెనడీ, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి భానుమతి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఆర్లయ్య

సచివాలయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్లయ్య డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని రెవెన్యూ భవన్‌లో ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ ఉద్యోగుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం నోచుకోవడం లేదని విమర్శించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఎనర్జీ అసిస్టెంట్ల నియామకం గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ద్వారా జరిగింది కానీ వారి విధులు డిస్కముల ద్వారా అందిస్తు గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో దాదాపు 135 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. 200 మందికి పైగా తీవ్ర గాయాలయాయని తెలిపారు. సచివాలయ పరిధిలోనే విధులకు హాజరయ్యే విధంగా వారి జీతభత్యాలు కూడా సచివాలయ డిడిఒ అధికారి ద్వారా 010 పద్దు ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీల నుంచి మున్సిపాలిటీలోని విలీనమైనటువంటి సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ అదే విధంగా సర్వీస్ రూల్స్ ను ఫ్రేమ్ చేయాలని కోరారు. సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టా శ్రీనివాస్, శిరీష్ బాబు, జిల్లా నాయకులు శ్రీకాంత్, ప్రసాద్ రెడ్డి, శివ ప్రసాద్, బాల వరద రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

ఇంటింటా క్రిస్మస్ సంబరాలు

కడప అర్బన్ : బాల యేసు దీవెనలు ప్రతి కుటుంబానికి అందించి, క్రీస్తు ప్రభువు జనానాన్ని గూర్చిన సందేశాన్ని, ప్రాముఖ్యతను వివరించడమే క్రిస్మస్ పండుగ ముఖ్య ఉద్దేశమని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాదరావు తెలిపారు. ఇంటింటా ముందస్తు క్రిస్మస్ వేడుకలు క్రిస్మస్ క్యారల్స్ లో భాగంగా నగరంలోని 16,వ డివిజన్ ఇందిరానగర్, సాయిబాబా నగర్, మామిళ్ళపల్లి, మౌంట్ పోర్ట్, రిమ్స్ ప్రాంతాలలో క్రిస్మస్ కేకు కట్ చేసి అంగరంగ వైభవంగా క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. క్రీస్తు జయంతి ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ విల్సన్, మదర్ జనరల్ సుపీరియర్ సెల్వి రాయప్పన్, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, చర్చి పెద్దలు, యువత పాల్గొన్నారు.

పేదలకు పట్టాలివ్వడం హర్షణీయం

కడప : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన భూమి కొనుగోలు పట్టాలు పేద ఎస్‌సిలకు అందించడం మంచి బృహత్తర మైనటువంటి గొప్ప కార్యక్రమమని వైసిపి ఎస్‌సి సెల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వారికి భూమి కొనుగోలు పథకం ద్వారా లబ్ధిదారులకు భూ పంపిణీ పట్టాలు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు మాట్లాడుతూ ఎస్‌సిలు ముఖ్యమంత్రి ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం ద్వారానే సమాజ అభివృద్ధి

కడప అర్బన్ : శాస్త్రీయ విజ్ఞానం ద్వారానే సమాజ అభివృద్ధి చెందుతుందని కడప డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీలో ఎంఇఒలు పాలెం నారాయణ, ఇర్షాద్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విజ్ఞానం పైన అవగాహన పెంచుకుని, చిన్న చిన్న ప్రాజెక్టులు చేయడం ద్వారానే జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటారని సూచించారు. జిల్లా సైన్సు ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 19న జిల్లాస్థాయితో పాటు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కడపలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి విద్యార్థుల దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో మండల పరిధిలోని సైన్సు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సైన్స్‌ఫెయిర్

చెన్నూరు : మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి 8,9,10 చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం మండలస్థాయిలో స్థానిక బాలుర పాఠశాలలో శనివారం బాలిక పాఠశాలలో శనివారం నిర్వహించారు. ప్రతి పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టుల చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా ఎంఇఒ గంగిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ పరంగా విద్యార్థుల్లో ఉన్న అంతర్గత శక్తులను బయటకు తీసేందుకే సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా నమూనాలను తయాలు చేసి ప్రదర్శన చేయడంతో ఎంపిపి సురేష్‌యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో ఎంఇఒ సునీత, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవ చేయడంలో యువత ముందుండాలి

కడప అర్బన్ : పేదలకు సేవ చేయడంలో యువత ముందు ఉండాలని జెకె యూత్ సొసైటీ వ్యవస్థాపకులు ఖాదర్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఫుట్‌పాత్‌లో ఉంటున్న 50 మంది పేదలకు జెకె యూత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలే దట్టమైన చలి, పొగ మంచులో కారణంగా ఫుట్‌పాత్‌పై ఉన్నవారు వణికి పోతున్నారని పేర్కొన్నారు. మన సేవ పేదవారికి ఉపయోగపడేలా చేయాలని కోరారు. యువత సేవా మార్గంలో పయనించాలని అప్పుడే పేదరికం ఉండదని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ అబ్దుల్లా, గోరు గోల్డ్ పాల్గొన్నారు.

సత్వర న్యాయ పరిష్కారం కోసమే

శాశ్వత లోక్ అదాలత్

ప్రజాశక్తి - కడప

ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రిమ్స్ మెడికల్ కళాశాల సెమినార్ హాల్ లో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు, స్టాఫ్, సిబ్బంది, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ ద్వారా ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తాం`న్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు వివరించారు. కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్, ప్రొఫెస్సొర్స్, లెక్చరర్లు, మెడికల్ స్టూడెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో రాహుల్ గాంధీ పర్యటనకు చర్యలు

ప్రజాశక్తి - కడప

విజయవాడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో రాహుల్ గాంధీ కడప జిల్లాలో పర్యటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 46 లోని సబ్ సెక్షన్ (3) ప్రకారం, "కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని పరిగణనలోకి తీసుకుంటూ, ప్రత్యేకించి తగిన ప్రోత్సాహకాలను అందించాలి అని కోరారు. జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల చాలా మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. ఇంకా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుందని, రాహుల్ గాంధీ పర్యటన వల్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని గుండ్లకుంట శ్రీరాములు ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర అధ్యక్షులకు వినతి పత్రం అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు

ఉధృతం

ప్రజాదృష్టి

ఉమ్మడి జిల్లాలో ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. ఒకవైపు అంగన్వాడీ, మరోవైపు ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఉద్యమ పథంలో సాగుతున్నారు. 2017లో ప్రతిపక్ష నేత హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాగించిన పాదయాత్ర సందర్భంగా తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణా అంగన్వాడీ, ఆశాల కంటే వెయ్యి రూపాయల వరకు అధికంగా వేతనం చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలని గుర్తు చేయడం న్యాయసమ్మతమే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరడమూ సహేతుకమైన డిమాండే. వీటితోపాటు మినీ అంగ న్వాడీలకు ప్రమోషన్లు కల్పించాలనే పలు డిమాండ్లను సర్కారు ముందుంచారు. రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీల, ఆశాల డిమాండ్లు సమ్మత మేనని అంగీకరించి స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలి. అలా గాకుండా తాత్సారం చేస్తే అట్టడుగు సెక్షన్ సంక్షేమాన్ని నమ్ముకుని ఎన్నికల గోదాలోకి దూకుతున్న సర్కారుకు సంక్షేమ ఫలితం బూమ రాంగ్ కావడం తథ్యమనే చెప్పుకోవాలి. సంక్షేమం, అభివృద్ధి ఫలి తాల్ని సమ్మిళిత చేసి, వ్యూహాత్మక ఎత్తుగడలు అనుసరి స్తేనే సత్ఫలి తాలు ఉంటాయనేది అనుభవైద్యేకమే. ఇటువంటి కీలక సమయం లో నాలుగవ తరగతి ఉద్యోగుల జీవితాలతో ఆటలాడుకోవడం సమర్థనీయం కాబోదు. 2019 మేలో అధికారం చేపట్టిన వెంటనే కరోనా మహమ్మారి విజృంభణ కారణంగా నాలుగవ తరగతి ఉద్యోగులు తమ డిమాండ్లను అమలు చేయాలని అడగటానికి సందేహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయం తరుముతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను మరిచిపోవడం సహేతుకం కాదని గుర్తు చేయడం సందర్భోచితమనే చెప్పాలి. రాష్ట్రపగ్గాలు ఎవరు చేపట్టాలన్నా నాలుగో తరగతి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తేనే ఆశించిన ఫలితాలు సిద్ధించే అవకాశాలు ఉంటాయని చెప్పుకోవచ్చు. అలా గాకుండా ఒంటెత్తుపోకడలతో ముందుకెళ్తే దుష్ఫలితాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాల్సిందే. అంగన్వాడీ, ఆశాల ఉద్యమాన్ని గౌరవించకుండా బలవంతంగా మూతబడిన అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టించడం వంటి నియంతృత్వపు పోకడలకు వెళ్లడం ఉద్యమాన్ని అగౌరవ పరచడమే అవుతుంది. అధికార వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యమ పంథానే ఎంచుకుందనే సంగతిని గుర్తుంచుకోవాలి. అప్పటి ఉద్యమ ఫలితమే ఇప్పటి వైభోగమేననీ గుర్తెరగాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే ఉద్యోగులను గౌరవించకపోయినా పర్వాలేదు కానీ అవమానించడం ఎంతమాత్రం తగని పని. ఉద్యమసంఘాలతో సంప్రదింపులు చేయా లి. దీని వల్ల సమయస్ఫూర్తిని చాటుకోవడంతోపాటు పాలకుల పట్ల గౌరవం హెచ్చవుతుందని చెప్పవచ్చు. అలా చేయకుండా బలవం తంగా అంగన్వాడీ కేంద్రాలను తెరచొచ్చు. కానీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లడం ఎంతవరకు సాధ్యమో ఆలోచిం చుకోవాలి. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమ లు, మిగిలిన హామీల అమలుకు గల అడ్డంకులను వివరిస్తూ సంప్ర దింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేస్తే ఉభయ పక్షాలకు ఉభయతారకమని చెప్పవచ్చు.

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఇడమడకలో హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి శనివారం హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం 16 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, జడ్‌పిటిసి మెరువ కృష్ణయ్య, శ్రీకాంత్, తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ ఎ.జగదీశ్వర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - దువ్వూరు

నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ రమాకుమారి తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. లబ్ధిదారులు ఎవరైనా సరుకులు తీసుకోనకపోతే వారు ఆ సచివాలయం పరిధిలో ఉండే వాహనం దగ్గరికి వెళ్లి తీసుకోవచ్చన్నారు.

మాట తప్పిన జగన్‌రెడ్డి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

తాము అధికారంలోకి వస్తే పన్నులు, ఛార్జీలు, ధరలు తగ్గిస్తామని ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచి, అధికారంలోకి వచ్చాక తప్పారని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. స్థానికంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న జగన్‌రెడ్డి బాదుడు రెడ్డిగా మారారని తెలిపారు. పెట్రోలు, డీజిల్‌పై అదనపు వ్యాట్ పెంచి వినియోగదారులపై అదనపు భారం వేశారన్నారు. మూడుసార్లు ఆర్‌టిసి ఛార్జీలు పెంచి రూ.5243 కోట్లు, 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ24,856 కోట్లు, ఇసుక ధర పెంచి రూ.4,200 కోట్లు, ఆస్తి పన్ను పెంచి రూ.950 కోట్లు, మద్యం ధర పెంచి రూ.3,400 కోట్లు అదనపు భారం ప్రజలపై జగన్ వేశారన్నారు. అమ్మబడి, ఆసరా, చేయూత, పథకాల ద్వారా జగన్ ప్రభుత్వం ప్రజలకు గోరంత ఇచ్చి కొండంత లాగేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపిని ఓడించాలని ఆయన ప్రజలను కోరారు.

భగవద్గీత పఠనం చేయించడం గొప్ప లక్షణం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బహుమతులతో విద్యార్థులు

విద్యార్థి దశనుంచే పిల్లలకు భగవద్గీత పఠనం చేయించడం గొప్ప లక్షణమని శివ దర్శనానంద మాతాజీ అన్నారు. శనివారం స్థానిక రాఘవేంద్ర హైస్కూల్‌లో భగవద్గీత పఠనంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా మాతాజీ మాట్లాడుతూ భగవద్గీతలోని 4వ అధ్యాయం జ్ఞాన, కర్మ, సన్యాస యోగంలో జరిగినవి పఠన చేయడం వల్ల కర్మ ఫలాలు తెలుసుకుంటారన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొద్దుటూరు రవీంద్ర హైస్కూల్ పల్లేటి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు మంచిచెడులు, సంస్కారాన్ని నేర్పడంలో భాగంగా ఈ పోటీలు ఉపయోగపడ్డాయన్నారు. రాఘవేంద్ర స్కూల్ రామిరెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు స్కూల్ లెవెల్, జోన్ లెవెల్, జిల్లా లెవెల్‌లో నిర్వహిం చనున్నట్లు వివరిం చారు. కార్యక్రమంలో బాలాజీ హైస్కూల్ రవీంద్రారెడ్డి, వివేకానంద జూనియర్ కాలేజి డి.వి.సుబ్బారెడ్డి, చల్లపల్లి స్కూల్ రమేష్‌రెడ్డి, స్లెట్ స్కూలు చంద్ర హాసరెడ్డి, గీతాంజలి స్కూల్ శేషారెడ్డి, భారతి విద్యామందిరం రమణయ్య పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల పట్టణ పరిధిలోని వీరనారాయణ స్వామి ఆశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జైలు వార్డెన్ ఆలూరు గంగులప్ప 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన సతీమణి ఆలూరు తులశమ్మ, కోడలు కుమారుడు ఉమా, నరసింహులు కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏటా వర్ధంతి రోజున సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో గంగులప్ప మనవరాళ్లు గంగా విఘ్నేశ్వరి, బబిత సాయిశ్రీ, ఆశ్రమ నిర్వాహకుడు అనిమెల రామ్మోహన్ పాల్గొన్నారు.

పెళ్లి బస్సులు ఢీ : వ్యక్తి మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు, మరో 15 మందికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలోని చింతకుంట గ్రామం సమీపంలో శనివారం ఉదయం పెళ్లికి వెళుతున్న బస్సులు ఢీ కొన్న ప్రమాద ఘటనలో కొండు నాగ సుబ్బారెడ్డి (44) మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపురం మండలంలోని ముచ్చుమర్రి గ్రామంలో పెళ్లి కూతురు ఇంటి వద్ద నుండి మూడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సుల్లో వీరపునాయునిపల్లెలోని సంగమేశ్వర దేవాలయంలో జరగనున్న పెళ్లికి బయల్దేరారు. ఈ క్రమంలో ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామం వద్దకు రాగానే ముందు వెళుతున్న బస్సును వెనుక వస్తున్న మరో బస్సు ఢీ కొంది. ప్రమాదంలో నాగ సుబ్బారెడ్డికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పద్మజ, రామిరెడ్డి, రామాంజులరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మరో 15 మందికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు పెళ్లికూతురుకు చిన్నాన్న వరుస. హుటాహుటిన సిఐ నరేష్‌బాబు, ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్రేన్ల సాయంతో ఇరుక్కున్న బస్సులను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

నాగసుబ్బారెడ్డి మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

జీతాలు అందక.. క్లాప్ డ్రైవర్ల భిక్షాటన

భిక్షాటన చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ఏడు నెలల నుండి జీతాలు అందక భార్యాబిడ్డలను పస్తులుంచాల్సిన పరిస్థితి క్లాప్ డ్రైవర్లకు ఏర్పడింది.. బకాయిపడ్డ జీతాలు మంజూరు చేయాలని క్లాప్ డ్రైవర్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం కనికరించలేదు. చేసేదే లేక వారు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం భిక్షాటన చేపట్టారు. స్థానిక విజయ్‌కుమార్ సర్కిల్ నుండి రాజీవ్ సర్కిల్ వరకు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ కార్మికసంఘ అధ్యక్షుడు చంటి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. జిఒ నెంబర్ 7 ప్రకారం డ్రైవర్లకు రూ.18,500 వేతనాలు వర్తింపజేయాలన్నారు. పిఎఫ్ ఇఎస్ఐ సక్రమంగా కట్టాలన్నారు. అనంతరం అగన్‌వాడీ దీక్షా శిబిరానికి చేరుకొని వారికి మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ కార్యదర్శి సాల్మన్, క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు మున్సిపాలిటీలోని టౌన్ చర్చిలో జమ్మలమడుగు నియోజకవర్గ ఆరు మండలాలలోని చర్చిల పాస్టర్లతో కలిసి టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శనివారం కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేశారు. పాస్టర్లు కూడా భూపేష్‌రెడ్డిని సన్మానం చేశారు. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని ఆశీర్వదించారు. కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నెల్సన్‌కుమార్, జయచంద్ర, ఫిలిప్, దేవమ్మ, నాగరాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డిని సన్మానించిన పాస్టర్లు

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు రావాలి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న బిటెక్ రవి, నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి తెలిపారు. పట్టణంలో శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. పార్నపల్లి రోడ్డు, కూరగాయల మార్కెట్ నుండి పూలంగళ్ల వరకు రోడ్డుకిరువైపులా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందే పథకాలను వివరించారు. ఆ మేరకు కరపత్రాలను పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జోగిరెడ్డి, టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, తూగుట్ల సిద్ధారెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, జిల్లా పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూర్‌రెడ్డి, లింగాల మండలం అమర్నాథ్ యాదవ్, జాఫర్, ఆకుల ప్రసాద్, రమణారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రఘు, కాశీం వల్లి, రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు తొలగిస్తున్న విద్యార్థులు

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి

డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాశక్తి - వేంపల్లె

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులు అందరూ కృషి చేయాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా కోరారు. జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి ఆవరణలో ఉన్న ప్లాస్టిక్ కవర్లును విద్యార్థులు తొలగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల అనర్థాలున్నాయని వివరించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికార్లు డాక్టర్ రమేష్, రత్నకుమారి, డాక్టర్ విశ్వనాథరెడ్డి, రామసుబ్బయ్య, అనుషారాజ్, డాక్టర్ మహమ్మద్, జిలాని, ప్రొఫెసర్ అమరేంద్ర సంద్రా, డాక్టర్ తిరుపతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో వెలుగు సిసి సిబ్బంది

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకం

ప్రజాశక్తి - పెద్దముడియం

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు సిసి రెహనా తెలిపారు. మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో శనివారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు మహిళ సమైక్య సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ సమాఖ్య సభ్యులు, విఒఎలు పాల్గొన్నారు.

పాదయాత్రలో ఖాజీపేట మండల నాయకులు

'ఆకేపాటి' పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - ఖాజీపేట

జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తిరుమలకు చేపట్టిన పాదయాత్రకు ఖాజీపేట మండల వైసిపి నాయకులు సంఘీభావం ప్రకటించారు. శనివారం ఆకేపాటి అమర్నాథరెడ్డిని పాదయాత్రలో కలిశారు. కలిసినవారిలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సహకార సం ఘం అధ్యక్షులు రాఘవరెడ్డి ఉన్నారు.

భవిత కేంద్రం వరంలాంటిది

విభిన్నప్రతిభావంతులతో ఎంఇఒ

ఎర్రగుంట్ల : భవిత కేంద్రం విభిన్నప్రతిభావంతులకు వరంలాంటిదని ఎంఇఒ శివప్రసాద్ తెలిపారు. స్థానిక రెండవ కౌన్సిల్ వార్డులో ఉన్న భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఆయన వీల్‌చైర్లను పంపిణీ చేశారు. ఎంఇఒ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల్లో ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయన్నారు. వాటికి అనుగుణంగా విద్యను అందించాలని ఉపా ధ్యాయులకు సూచించారు. జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త కేశవరెడ్డి పిల్లలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రవి కుమార్, ప్రభాకర్‌రెడ్డి, నాగమణి, మస్తాన్, నిర్మల, ఐఇఆర్‌టి రవికుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE I ADDITIONAL DISTRICT JUDGE, KADAPA

G.O.P. No. 48/2023

(In the matter of minor Vempalli Nashid Faraj, aged 15 years)

1) Smt. Dudekula Duktharunnisa
2) Vempalli Nashid Faraj ...Petitioners

Vs

Smt. A. Ganga Maheswari ...Respondent

NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పిటీషనర్ అయిన లేట్ వేంపల్లి అబ్దుల్‌బాష గారి భార్య అయినటువంటి Dudekula Duktharunnisa తన మైనరు కొడుకైనటువంటి Vempalli Nashid Faraj కు సంబంధించి 1/3వ వంతు ఆస్తిని అమ్ముటకు గాను, మరియు ఆమెను తన మైనరు కొడుకుకు గార్డియన్‌గా నియమించుటకు పర్మిషన్ కోరుతు పై G.O.P. పిటీషన్‌ను దాఖలా చేసియున్నారు. Shaik Moula Sahab, S/o S.Khader valliతో Sale Agreementను 24.8.2023వ తేదీన కుదుర్చుకున్నారు. కావున తన మైనరు కోడుకు యొక్క 1/3వ వంతు భాగమును అమ్ముటకు కోర్టును అనుమతి కోరుచున్నారు. ఈ Sale Agreement యొక్క ఒప్పంద మునకు గాను కోర్టు వారు తనను గార్డియన్‌గా నియమించి గార్డియన్‌షిప్ సర్టిఫికేట్‌ను ఇవ్వమని పిటీషనర్ కోరుతు పై G.O.P. దాఖలా చేసియున్న పిటిషన్ పైన ఎవరికైనను ఎలాంటి ఆక్షేపణలు లేక అభ్యంతరాలు ఉన్న యెడల అట్టివారు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని 3-1-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై వారి ఆక్షేపణలను తెలుపవలెను. లేని యెడ ల కోర్టు వారు ఎటువంటి ఆక్షేపణలు లేవు అని తీర్మానించి తగువైన ఉత్తర్వులు జారీ చేస్తారని తెలియజేస్తూ ఇచ్చిన Public Notice.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY, LL.M.,
V.NAGA SARITHA
Advocates,
Kadapa City. Cell:9849410091.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KADAPA

Succession O.P.No. 13/2023

1. Smt. Yeddula Siva Kumari
2. Yeddula Nathan Vasanth Kumar Reddy
3. Yeddula Aaron Jaya Chandra Reddy ...Petitioners

Vs

NIL ...Respondent

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పిటీషనర్ అయిన లేట్ Y.Vasudeva Reddy గారి భార్య అయిన Y.Siva Kumari మరియు Y.Nathan Vasa nth Kumar Reddy మరియు Y.Aaron Jaya Chandra Reddy అను వీరు Late Y.Vasudeva Reddy గారు తన జీవిత కాలంలో Coromondal International Limited మరియు Gujarat Heavy Chemicals limited అనే కంపెనీలో షేర్సును కొని తరువాత స్వర్గస్తులైనారు. సదరు కంపెనీలో ఉండు షేర్లను పిటీషనర్ల పేర్ల మీద మార్చుకొను టకు సదరు కంపెనీ యొక్క సూచనల మేరకు పైన తెలిపిన Succession O.P.ని పిటీషనర్లు కోర్టు ద్వారా Succession Certificate ఇవ్వాలని దాఖలు చేసియున్నారు. కావున పిటీషనర్లపైన కోర్టు వారు Succession Certificate ఇచ్చు టకు ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల అట్టి ఆక్షేపణలను పైన తెలిపిన కోర్టులో 02-01-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై వారి ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవు అని తీర్మానించి రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులను ఇస్తారని తెలియజేస్తు ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY, LL.M.,
Advocate,
Kadapa City.
Cell:9849410091.

IN THE COURT OF THE HONORABLE SPECIAL MOBILE COURT, KADAPA

O.S.No. 1226/ 2022

Between

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Mochampeta Branch, (Formerly known as Rayalaseema Grameena Bank). Kadapa City, Y.S.R.Dist. ...Plaintiff

And

Chagalamarri Hussian, S/o C. Pullaiah, aged about 55 years, Hotel Business, Doodyakula, residing at D.No.1/184, Alamkhanpalli, Kadapa City, Y.S.R.District. ...Defendant

ప్రతివాది పరము కోర్టు నోటీసు

పైన తెలిపిన దావాలో వాది తనకు ప్రతివాది నుండి రావలసిన దావా మొత్తము గురించి ప్రతివాది పైన దాఖలు చేసిన పై దావాలో ప్రతివాదికి ఇంత వరకు కోర్టు సమన్లు ముట్టనందున రాజశ్రీ కోర్టు వారు ప్రతివాది మహారాజశ్రీ కోర్టులో హాజరు గురించి దినపత్రికలో ప్రచురించవలెనని ఉత్తర్వులు పాలించియున్నారు. కావున పై దావాలో ప్రతివాది జనవరి నెల 03వ తేదీన 2024 ఉదయము 10.30 గం.లకు వ్యక్తిగతంగా గాని, వకీలు ద్వారా గాని మహారాజశ్రీ కోర్టులో హాజరై వాది తనపైన వేసిన దావా గురించి ఏమైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకొనవచ్చును. లేనంతట ప్రతివాదిపై పరోక్షంగా కోర్టు వారు దావా తీర్మానం చేయుదురు.

//కోర్టు ఉత్తర్వు ప్రకారం ప్రచురించడమైనది//

MOHAMMED ALI KHAN, B.A., L.L.B.,
వాది పరం న్యాయవాది,
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకి, మోచంపేట బ్రాంచి,
కడప.
సెల్: 9848855036

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : ప్రొద్దుటూరు

O.S.No. 13/2022

గడి నాగసుబ్బారెడ్డి, S/o కీ.శే. శివరామిరెడ్డి, వయస్సు 45 సం॥లు, హిందూ, వ్యవసాయము, R/o ఎర్రిపాపయ్యగారి గ్రామము, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

Vs

నందిమండలం బాబు, S/o కీ.శే.చిన్న వీరారెడ్డి, వయస్సు 36 సం॥లు, హిందు, వ్యాపారము, R/o D.No.15/741-6, బాలాజీనగర్, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

O.S.No.13/2022 దావాను వాది Specific Performance Suit గా ప్రతివాదిపై వేసియున్నారు. కావున ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న యెడల పై కోర్టు నందు 21.12.2023తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కాని హాజరు అయ్యి ఆక్షేపణలు వున్న యెడల తెలుపగలరు. లేనంతట మీ పరోక్షమున దావా తీర్మాణము జరుగును.

వాయిదా : 21.12.2023

//By the Order of Court//

పోసా బాలాజీ
వాది తరపు అడ్వకేటు, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

O.S. No. 699 of 2023

Between

Talapaneni Srikanth, Son of T. Ramaiah Naidu, aged about 35 years, Hindu, Business, resident of Door No. 36/261-2, Near Madras Road Hanuman Temple, Hamlet of Chinna Chowk, Kadapa District. ...Plaintiff

And

D 1. Chavva Jagadish, Son of Chavva Sudhakar Reddy, aged about 50 years, Hindu, resident of Door No. 654-1-1, Bypass Road hamlet of Sankarapuram, Kadapa District. ...Defendant No1.

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.12-01-2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం. సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప.
సెల్ : 9440673990

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 252 of 2023
in O.S. No. 699 of 2023

Between

Talapaneni Srikanth, Son of T. Ramaiah Naidu, aged about 35 years, Hindu, Business, resident of Door No. 36/261-2, Near Madras Road Hanuman Temple, Hamlet of Chinna Chowk, Kadapa District. ...Petitioner/Plaintiff

And

R 1. Chavva Jagadish, Son of Chavva Sudhakar Reddy, aged about 50 years, Hindu, resident of Door No. 654-1-1, Bypass Road hamlet of Sankarapuram, Kadapa District. ...Respondent.No1/ Defendant No1.

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.12-01-2024 ఉదయం. 10.30 గంటలకు పైకోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం. సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్ : 9440673990

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

Original Suit No. 508 of 2021

Between

Chappidi Yerikala Reddy Son of Bala Konda Reddy, aged about 66 years, Hindu, Retired Bank Manager, resident of D.No.39/641-10, Patel Road, Aravinda Nagar, Kadapa City & District. ...Plaintiff

And

Rajula Sreenivasulu Reddy Son of R. Raghava Reddy, aged about 58 years, Hindu, Business, D.No.10/12, Raghavareddy Buildings, Opp. IOC Petrol Bunk, Kadapa Road, Muddanur, Kadapa District. ...Defendant

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.06-02-2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం. సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప.
సెల్ : 9440673990

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 253 of 2023
in O.S. No. 699 of 2023

Between

Talapaneni Srikanth, Son of T. Ramaiah Naidu, aged about 35 years, Hindu, Business, resident of Door No. 36/261-2, Near Madras Road Hanuman Temple, Hamlet of Chinna Chowk, Kadapa District. ...Petitioner/Plaintiff

And

R 1. Chavva Jagadish, Son of Chavva Sudhakar Reddy, aged about 50 years, Hindu, resident of Door No. 654-1-1, Bypass Road hamlet of Sankarapuram, Kadapa District. ...Respondent.No1/ Defendant No1.

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.12-01-2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకో వలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం. సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్ : 9440673990

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : ప్రొద్దుటూరు

I.A.No. 456/2022
O.S.No. 13/2022

గడి నాగసుబ్బారెడ్డి, S/o కీ.శే. శివరామిరెడ్డి, వయస్సు 45 సం॥లు, హిందూ, వ్యవసాయము, R/o ఎర్రిపాపయ్యగారి గ్రామము, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...పిటిషనర్/వాది

Vs

నందిమండలం బాబు, S/o కీ.శే.చిన్న వీరారెడ్డి, వయస్సు 36 సం॥లు, హిందు, వ్యాపారము, R/o D.No.15/741-6, బాలాజీనగర్, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, వైఎస్ఆర్ జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

O.S.No.13/2022 దావాను వాది Specific Performance Suit గా ప్రతివాదిపై వేసియున్నారు. అట్టి దావాలో I.A.No.456/2022ను ప్రతివాది నోటీసు షెడ్యూలు ఆస్థిని ఇతరులకు అమ్మకుండా మధ్యంతర ఉత్తర్వులు కోరియున్నారు. కావున రెస్పాండెంట్లు/ ప్రతివాది అయిన మీకు ఆక్షేపణలు వున్న యెడల 21.12.2023తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కాని హాజరు అయ్యి ఆక్షేపణలు వున్న యెడల తెలుపగలరు. లేనంతట మీ పరోక్ష మున దావా తీర్మాణము జరుగును.

షెడ్యూలు

1. కడప డి॥ ప్రొద్దుటూరు, రి॥టే॥ ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్టు, ప్రొద్దుటూరు మున్సిపాలిటి, ప్రొద్దుటూరు గ్రామ పొలము, సర్వే నెంబరు 489, మొక్షగుండం వీధి, డోర్ నెం.11/259-1, ఆర్‌సిసి మిద్దెఇల్లు, తూర్పు-పబ్లిక్ రస్తా, పడమర- మిఠాయిగిరి చాహుశేన్‌వల్లి రాశిగోడ ఇల్లు, ఉత్తరం-బుక్కపట్నం అమీర్ రాశిగోడ ఇల్లు, దక్షిణం- దేవరశెట్టి లక్ష్మమ్మ రాశిగోడ ఇల్లు.
పై హద్దులతో తూర్పు-పడమర 23 అడుగుల 7 ఇంచిలు మరియు ఉత్తరం- దక్షిణం 10 1/2 అడుగులు గల స్థలం రాకపోకల హక్కులతో సహా.
2. కడప జిల్లా, చాపాడు మండలం, మడూరు గ్రామ పొలం, సర్వేనెంబర్లు 189/1పి3, 190/1బి/1, 190/1ఎ1, 190/1బి2 మొత్తం య.15.27 సెంట్లు.
3. కడప డి॥ ప్రొద్దుటూరు, రి॥డి. ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్టు, ప్రొద్దుటూరు మున్సిపాలిటి, ప్రొద్దుటూరు గ్రామ పొలం, సర్వే నెం.288 మరియు 289, య.0.08 సెంట్లు మరియు 940 స్క్వేర్‌లింకులు, ఆర్‌సిసి మహడి ఇల్లు తూర్పు-వెన్నపూస నాగరత్న స్థలం, పడమర-హనుమగుత్తి కొండారెడ్డి ఇల్లు, ఉత్తరం- గండ్లూరు వీర ప్రతాపరెడ్డి స్థలం, దక్షిణం- 27 అడుగుల వెడల్పు జాయింట్ రస్తా. పై హద్దులలో తూర్పు-పడమర: దక్షిణం దిక్కున 51 అడుగులు, ఉత్తర దిక్కున 50 అడుగులు, మరియు ఉత్తరం-దక్షిణం: తూర్పు దిక్కున 77 1/4 అడుగులు పడమర దిక్కున 77 అడుగులు రాకపోకల హక్కులతో సహా.
4. కడప డి॥ ప్రొద్దుటూరు రి॥డి॥ ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్టు, కొత్తపల్లె గ్రామ పంచాయతీ, కానపల్లె, వార్డు నెం.4, కొత్తపల్లె గ్రామ పొలము సాయికృప కాలనీ, ప్లాటు నెం.122, 123, సర్వే నెం.472/1ఎ పైకి య.0.06 సెంట్లు: హద్దులు: తూర్పు- ప్లాట్ నెం.166 మరియు 167, పడమర- 20 అడుగుల రోడ్డు, ఉత్తరం- ప్లాటునెం.124, దక్షిణం- ప్లాట్ నెం.121. పై హద్దులకులోగా తూర్పు-పడమర 55 1/2 అడుగులు, ఉత్తరం-దక్షిణం 47 1/2 అడుగులు, పడమర దిక్కున అర్థ రస్తాతో చేర్చి.
5. ఫ్లాట్ నెం.105, మరియు 106, అన్నపూర్ణ అపార్టు మెంటు స్టూడియో ఫ్లాటు, సబ్జాపూర్ గ్రామము, బెంగళూరు సిటి, కర్నాటక రాష్ట్రం.

వాయిదా : 21.12.2023

//By the Order of Court//

పోసా బాలాజీ,
పిటిషనర్ తరపు న్యాయవాది,
ప్రొద్దుటూరు.